డిప్యుటేషన్ ఉపాధ్యాయునికి ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా సీహెచ్.కపాసుకుద్ది ఎంపీయుపీ పాఠశాల నుంచి వచ్చి విధులు నిర్వహించిన స్కూల్ అసిస్టెంటు (లెక్కలు) గంట దేవరాజును మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం. రామకృష్ణ మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సిద్ధం చేయడంలో ఆయన కీలక పాత్ర వహించి 9 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆయన కృషి అని అన్నారు. మిగతి ఉపాధ్యాయ సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు
- మదనగోపాలసాగరం పరిశీలించిన మంత్రులు
- త్వరలోనే రైతులకు సాగునీరు అందజేస్తామని హామీ

విశాలాంధ్ర - టెక్కలి : నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు కేటాయించి సకాలంలో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మండల సమీపంలో ఉన్న మదనగోపాల సాగరంని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రామానాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్న దినకర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 2014 - 19 మధ్య నిధులు మంజూరైన ప్రభుత్వం మారడంతో అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈ సాగరం అభివృద్ధి చేస్తే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రి రామానాయుడు కి మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. జిల్లాలో తాగునీరు ప్రాజెక్టులు పూర్తిచేసే రైతులకు సంసిద్ధంగా సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటానని, వందల ఎకరాలకు సాగునీరు అందించే మదన గోపాల సాగరం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ సవరణ బిల్లు ఆమోదం దుర్మార్గపు చర్య : ఎస్టీయూ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఒకపక్క దేశమంతటా పాత పెన్షన్ అమలుకు ఉద్యోగులంతా కలిసి పోరాటం చేస్తుంటే ఇవేవీ పట్టని కేంద్రప్రభుత్వం పాత పింఛన్ దారులకు హాని చేసేలా పెన్షన్ సవరణ బిల్లు పేరిట 2025- 2026 ఆర్థిక బిల్లులో భాగంగా మార్చి25వ తేదీన గుట్టు చప్పుడు కాకుండా లోక్‌సభ చేత ఆమోదింప చేసిందని ఈ బిల్లును త్వరలోనే రాజ్యసభ కూడా ఆమోదిస్తే తర్వాత రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుందని ఈరకంగా ఎన్నికైన ప్రజాప్రభుత్వాలే వేతన జీవులు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం తమను ఎంతో ఆందోళనకు గురి చేస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో మంగళవారం ఎస్టీయు నాయకులు లోక్ సభలో పెన్షన్ సవరణ బిల్లు ఆమోదంపై చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కుఅని చివరి దశలో ఒక సామాజిక భద్రతా పథకంఅని అటువంటి పెన్షన్ తొలగింపునకు ప్రభుత్వాలు కుట్రలు చేయరాదని లోగడ సుప్రీంకోర్టు ఎన్నోసార్లు ప్రభుత్వాలను ఆదేశించినా కుటిల నీతితో దుర్మార్గపు ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ బిల్లు అమలులోకి వస్తే పదవీ విరమణ తేదీ ఆధారంగా పింఛనధారులు రెండు వర్గాలు అవుతారని, వేతన సవరణ కమీషన్ అమలు తేదీ తర్వాత పదవీ విరమణ చెందిన వారికే కొత్త వేతన సవరణ ప్రయోజనాలు వర్తిస్తాయన్నారు. ముందు పదవి విరమణ చేసిన వారికి పదవీ విరమణ ప్రయోజనాలు వర్తించవని దీనివల్ల పింఛనుధారులు ఎంతగానో నష్టపోనున్నారన్నారు. దేశంలో ఉన్న ఉద్యోగులు అందరూ సిపిఎస్ రద్దుకు ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పాత పింఛను పొందే వారికే ఎసరు పెట్టేలా వ్యవహరించడం చేయడం ఎన్డీఏ ప్రభుత్వానికి తగదని పాలక వర్గాన్ని దుయ్య బట్టారు. ఈ సవరణ బిల్లును అమలు చేయడానికి వివధ రాష్ట్రాలు పోటీ పడతాయని తద్వారా మన రాష్ట్రంలో కూడా భాగస్వామ్య ప్రభుత్వం ఉన్నది కాబట్టి మన రాష్ట్రంలో వెంటనే అమలు చేస్తారని, దీని వలన లక్షలాది పింఛనుధారులు నష్టపోనున్నారన్నారు. ఒకపక్క కార్పొరేటర్లకు అన్ని రకాల ఉపశమనాలు కల్పిస్తూ లక్షల కోట్లు మాఫీ చేస్తూ వేతన జీవులు పట్ల మాత్రం దుర్మార్గపు ఆలోచన చేస్తూ వేతన జీవుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మున్ముందు పోరాటాన్ని ఉధృతం చేయవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు సీపీఎస్, ఓపిఎస్ ఉపాధ్యాయలు, ఉద్యోగులు మాట్లాడి సీపీఎస్, జీపీఎస్,యూపీఎస్ పథకాలలోని లోపాలను ప్రస్తావిస్తూ భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, చింతల రామారావు,కె. శ్రీనివాసరావు,జి. తిరుమల రావు, జి.శ్రీనివాసరావు, హెచ్.రామకృష్ణ పలువురు సీపీఎస్,ఓపీఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట సమీ పంలో గల సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి సోంపేట పట్టణానికి చెందిన టిడిఆర్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు మంగళ వారం 7వేల రూపాయల నగదు విరాళం అంద జేశారు. దక్షత లేని వయోవృద్ధులు, అనా థలకు ఈ సహాయం ద్వారా సేవాకార్యక్రమాలు చేపట్టాలని కోరారు. విద్యాసంస్థల ప్రతినిధి తెల్లి ధర్మరాజు, సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి 448 రోజులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస లో నిత్యఅన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా 448వ రోజున గుడ్ల లక్ష్మి దేవి గారి 4వ వర్ధంతి సందర్భంగా భర్త బాబు రావు (రిటైర్డ్ సివిల్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్ట్) వారు అన్న సమర్పణ, స్వీట్, అమృతాంజనం డబ్బా మరియు చెప్పులు, మజ్జిగ బాటిల్ పంపిణి చేశారు. కరోనా సమయం నుంచి ఇప్పటివరకు దాతల సహకారంతో అన్నదాని కార్యక్రమం నిర్వ హిస్తున్నామని నిర్వాహకులు గుడ్ల బాబు, దుంపల శ్యామల రావు, భాస్కరరావు తెలిపారు. 35 మంది పేదలకు ప్రతిరోజు అందించడంలో ఎంతో సంతృప్తి నిస్తుందని వారు వివరించారు. పేదలకు తమ వంతు సాయం చేసినందుకు అన్నదాన కమిటీ తరఫున ఆ దేవుని దీవెనలు కలకాలం ఆ కుటుంబానికి ఉండాలని కోరారు.

క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - కవిటి : క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం వలన ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని సాధించగలరని వైస్ ఎంపిపి పూడి. నేతాజీ అన్నారు. ఈ మేరకు మంగళవారం జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎం.వి. రమణ మూర్తి ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్యా ర్థులకు పలు సూచనలు, సలహాలు అం దించారు. అనంతరం చిన్నారులు ప్రద ర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో పూడి.వెంకటేశం, బార్ల జగన్నాథం, ఎస్ఎంసీ చైర్మన్ దుమ్మ. మల్లేశ్వర రావు, గ్రామస్తులు బావన. కామేశ్వరరావు, పూడి. ప్రవీణ్, శమళ్ల. వేదవ్యాస్, పాండవ జయ, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఎస్పీలతో డీఐజీ క్రైమ్ రివ్యూ సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలో పేతం చేయాలని అధికారులను డీఐజీ విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఆదేశించారు. విశాఖ రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్, సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్‌ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అత్యంత అవసరం. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఎలా అన్న విషయంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మరియు సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలి అని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఐజీ తో పాటు రేంజ్ పరిధిలో జిల్లా ఎస్పీలు, కెవి మహేశ్వర రెడ్డి, తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మాధవ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) పిల్లలకు మంగళవారం ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఉప విద్యాశాఖ అధికారి జే. విలియమ్స్, మాజీ సర్పంచులు మెండ అప్పారావు, కె.కాంతారావు అలాగే పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఏ.భాస్కరరావు, మండల విద్యాశాఖ అధికారులు జే. చిన్నవాడు, డి.అర్జునుడు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కామరాజు, సహిత విద్య ఉపాధ్యాయులు భాస్కరరావు, అచ్యుతరావు, రాంబాబు ఫిజియోథెరపీ డాక్టర్ జి.కిరణ్ కుమార్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ ఉపకరణాలు సరైన రీతిలో వినియోగించుకోవాలని కోరారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం నగరంపల్లి ఉన్నత పాఠశాలకు రూ.7 వేల రూపాయలు విలువ చేసే మైక్ సెట్ ను పూర్వ విద్యార్థి, పూండీగల్లి కి చెందిన ఉపాధ్యాయుడు మూల ఉపేంద్ర రావు పాఠశాల యాజమాన్యానికి మంగళ వారం అందించారు. పాఠశాల అభివృద్ధిలో భాగ స్వామ్యం కావాలని పలువురు ఆకాంక్షించారు. తాను చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠ శాలకు ఒక ఉపాధ్యాయుడుగా తన వంతు సహకారం అందించడాన్ని ఉపేంద్రరావును పలువురు అభి నందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవరావు, విద్యా కమిటీ చైర్మన్ బమ్మిడి లక్ష్మీపతి, టి. కూర్మయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సింగపురం పంచాయతీ కిష్టప్ప పేట గ్రామంలో పాఠశాలను ఉన్నత పాఠశాలగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని చెప్పారు. విజ్ఞ తోనే గౌరవము సంపద కీర్తి లభిస్తుందని విద్యార్థులకు వివరించారు. గురువులను గౌరవిస్తూ ప్రణాళిక బద్ధంగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో పాటించిన క్రమశిక్షణ మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని ఎమ్మెల్యే సూచించారు. గొప్ప విజయాలు సాధించిన స్వతంత్ర సమరయోధులను, ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా జీవితంలో ఒక లక్ష్యానికి చేరుకునేలాగా నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎండిఓ, సర్పంచ్ అరసవిల్లి సత్యవతి గారు,స్కూల్ హెచ్ఎం, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో సత్తా చాటిన 'అల్లాడ పేట' అబ్బాయి

2024 ఫలితాల్లో 15వ ర్యాంక్ సాధించిన 'బాన్న వెంకటేష్'

విశాలాంధ్ర - నరసన్నపేట (శ్రీకాకుళం) : సివిల్ సర్వీస్ పరీక్షల్లో అల్లాడ పేట అబ్బాయి మెరిశాడు. శ్రీకాకుళం జిల్లా నరసన్న పేట నియోజకవర్గంలోని జలుమూరు మండలంలో అల్లాడ పేట గ్రామానికి చెందిన బాన్న వెంకటేష్, 2024-యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్‌లో 15వ ర్యాంక్ సాధించారు. మంగళవారం యుపిఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 40మంది అభ్యర్థులు సివిల్స్‌లో రాణించగా, వారిలో బాన్న వెంకటేష్ 15వ ర్యాంక్ కైవసం చేసుకొని, శ్రీకాకుళం జిల్లా పేరు ప్రఖ్యాతలు భారతదేశ చిత్ర పటంలో ఇనుమడింపచేశారు. సివిల్స్-2023 ఫలితాల్లో 467వ ర్యాంక్ సాధించి, ప్రస్తుతం ఐ.పి.ఎస్ శిక్షణ తీసుకుంటున్న వెంకటేష్ మరలా సివిల్స్-2024 ఫలితాల్లో 15వ ర్యాంక్ సాధించటంతో అల్లాడ పేట గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య అభినందనలు తెలిపారు.

పల్లె నుండి పట్నం వరకూ సాగిన విద్యాభ్యాసం

బాన్న రోహిణి, చంద్రరావు తల్లితండ్రుల కుమారుడైన బాన్న వెంకటేష్ విద్యాభ్యాసం అల్లాడపేట పల్లె నుండి తమిళనాడులోని తిరుచనాపల్లి పట్నం వరకూ సాగింది. ప్రాథమిక విద్య అల్లాడపేటలోని ప్రభుత్వ పాఠశాలలో చదువగా, పదవ తరగతి వరకూ శ్రీకాకుళం మండలం, ముసనబుపేట గ్రామంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదివారు. ఆ తర్వాత విశాఖ పట్నంలోని ఇంటర్మీడియట్ చేసి, తమిళనాడులో తిరుచనాపల్లిలో ఎన్.ఐ.టి పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ కోచింగ్ తీసుకొని, రెండవ ప్రయత్నంలో 467వ ర్యాంక్ సాధించారు. తాజా ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంక్ కైవసం చేసు కున్నారు. సివిల్స్‌లో ర్యాంక్ సాధించిన వెంక టేష్‌కు అల్లాడపేట పంచాయితీ సర్పంచ్, కళ్యాణం శ్రీనివాసరావుతో పాటు వెంకటేష్ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియచేశారు.

ఐ.పి.ఎస్, వెంకటేష్‌కు అభినందనలు తెలిపిన ఎం.పి రామ్మోహన్‌నాయుడు

యు.పి.ఎస్సీ ఫలితాల్లో ఆల్ ఇండియాలో 15వ ర్యాంక్ సాధించిన బాన్న వెంకటేష్‌కు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి, కింజరాపు అచ్చెంనాయుడు, నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. భవిష్యత్తులో దేశ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలని, మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

తప్పుడు ర్యాంకులతో నారాయణ శ్రీ చైతన్య మోసం

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రవి

విశాలాంధ్ర - పలాస : తప్పుడు ర్యాంకులతో కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ, శ్రీ చైతన్య విద్య సంస్థ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రవి ఆరోపించారు.మంగళవారం పలాస సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణ, శ్రీ చైతన్య విద్య సంస్థలు జెయిఇ మెయిన్స్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు వారి కళాశాలలకు చెందిన వారిని పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నారని,ఒకే విద్యార్థి ఏక కాలంలో వేరు వేరు కళాశాలలో ఏ విధంగా చదువుతారని ప్రశ్నించారు. విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లతో సహా కళాశాల చేస్తున్న తప్పుడు ప్రచారాలను వివరించారు. ఈ ప్రచారాలను చూసి మోసపోవద్దని విద్యార్థి తల్లిదండ్రులను కోరారు. దీనిపై విద్య శాఖ మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్, జస్వంత్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాక్ ఫర్ ఇంగ్లీష్ పేరిట స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - పలాస : ఇంగ్లీష్ మాధ్యమంలో పాఠశాలల్లో బోధన జరుగుతున్నప్పటికీ విద్యార్థులు ఇంగ్లీష్ లో మాటాడేందుకు వెనకడుతున్నారని, బిడియాన్ని వీడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరజాడ ప్రధానోధ్యాయులు ఎల్ వెంకటరావు అన్నారు. మంగళ వారం ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్ వెంకటాచలం, టీ శ్రీనివాసరావులు రూపొందించిన వాక్ ఫర్ ఇంగ్లీష్ పేరిట నలబై ఎనిమిది రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్ వీ చలం మాట్లాడుతూ దైనందిన జీవితంలో వాడే పదాలు, పదబంధాలు, చిన్న వాక్యాలు ఎలా ఉపయోగించాలో రోజు వారిగా పుస్తకంలో పొందుపరిచామన్నారు. ఇంగ్లీష్ పట్ల భయం పోయేలా ప్రణాళిక రూపొందించామని టీ. శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. కె శ్రీరాములు టి గోపాలకృష్ణ,ఎస్ గణేష్ కుమార్,టీ రామారావు, సి.యతిరాజారావు సీహెచ్ ఆదినారాయణ, కె అర్జునుడు ఎస్ బాలరాజు, డి.దీన బంధు పి బుద్దు ఆర్ సింహాచలం కిరణ్ పుష్పలత ఎస్ జగదీష్ పి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదల విద్యార్థులకు చాలా అవసరం..

బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు

విశాలాంధ్ర - హిరమండలం/ పాతపట్నం : కృషి, పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలమని, యువత మేలుకో... జగతిని ఏలుకో అని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యా ర్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోర గోపి ఆధ్వర్యంలో యువతా మేలుకో జగతిని ఏలుకో అనే కార్యక్రమాన్ని బాపూజీ కళామందిర్ లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులంతా డాక్టర్లు అవుతాం, ఇంజనీర్లు అవుతాం అనే ఆలోచనతోనే చదవడం కంటే సమాజానికి ఉపయోగపడే విద్యను అభ్యసిస్తామన్నదే ప్రధానమన్నారు. ప్రతిభా పురస్కారం అందుకోవడం అంటే మీ మీద మరింత బాధ్యతని పెంచడమేనని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభా గల ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం-4 చదువుతున్న విద్యార్థులు చెన్నం శెట్టి జ్యోతి, చెన్నం యామిని, ప్రైవేట్ కళాశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దుస్సాకువతో సత్కరించి మెమొంట్యాను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోకతోట సింహాచలం, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సూర శ్రీనివాసరావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి చంద్రమౌళి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి. లలిత, ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ కీర్తి భార్గవ నాయుడు, మాదారపు వెంకటేష్ లతో పాటు.... ఏబీవీపీ నాయకులు, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా పురందేశ్వరి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్ దంపతులు

విశాలాంధ్ర - రణస్థలం : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి జన్మదినం పురస్కరించుకుని ఈ రోజు క్యాంప్ కార్యాలయంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నడుకుదుటి రజని ఎన్ఈఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు లో కీలకంగా వ్యవహరించటమే కాకుండా నాలాంటి నాయకుడ్ని ఎమ్మెల్యే ను చేసిన ఘనత వారికి చెందుతుందని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తన తండ్రి నందమూరి తారక రామారావు వలె ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సంపత రావు నాగేశ్వరరావు, లావేరు మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు అప్పలనాయుడు, రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు అనంత్ మహంతి, జీ సిగడాం మండల పార్టీ అధ్యక్షులు పైల విష్ణుమూర్తి, ఎచ్చెర్ల మండల పార్టీ అధ్యక్షులు సనపల రామారావు, పీవీ రత్నం, ఆకెళ్ళ సూరిబాబు, వజపర్తి రఘురాం, మీసాల రామక్రిష్ణ, గొర్లె శ్రీహరి, కరాటే లక్ష్మణ్, జక్కంపూడి రామ్మోహనరావు, అంబల్ల అప్పలరాజు, ఇజ్జాడ అప్పలనాయుడు, మన్నె లక్ష్మీ ప్రసాద్, వెలిచేటి కామేశ్వరరావు, దన్నాన లక్ష్మణరావు, శివంగం నాగరాజు, జగదీష్, టీడీపీ సీనియర్ నాయకులు ముప్పిడి సురేష్, లంక శ్యామల రావు , కుమారపు రవి కుమార్, పిసిని జగన్నాధం, గొర్లె లక్ష్మణరావు, మీసాల మౌళి ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్డమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - మెలియపుట్టి : కోసమాల గ్రామంలో వెలిసిన జెడ్డెమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. మెలియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో వెలసిన జడ్డమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం చేపట్టి నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం నాడు ఉదయం మొదలుకొని భక్తి గీతాలు ఆలాపన, పూజాది కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం 2200 మందికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. అనంతరం సాయంత్రం భక్తి గీతాలు ఆలాపనతో పాటు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. జెడ్డెమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో దీర్ఘాసి సుందర్రావు, సోనాపురం దయానంద్, అంకడాల తవిటన్న, అట్ల రవి, బొచ్చు ప్రసాద్, డివిఎన్ సురేష్ కుమార్, భాస్కర్ రావు, పసర ఉమశంకర్, జీ. ఈశ్వరరావు, ఎస్. సాయి, పినబాకల ఆదినారాయణ, ఎస్. సత్యం, జి. హరి లతోపాటు గ్రామస్తులు, భక్తులు, యువకులు, మహిళలు ప్రతి ఒక్కరు గ్రామ దేవత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

సంతబొమ్మాళిలో కనీస మద్దతు ధరపై రాగుల కొనుగోళ్లు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండల కేంద్రంలో పౌరసరఫరాల శాఖ అద్వైర్యంలో రబీ2024-25 కు సంబంధించి కనీస మద్దతు ధర పై రాగుల(రాగి పంట) కొనుగోలు చేస్తున్నట్లు సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక పిఎసిఎస్ కొనుగోళ్ల కేంద్రం వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జీరు భీమారావు రెడ్డి అప్పన్న మాట్లాడుతూ, చిరుధాన్యపు పంట అయిన రాగి పంటకు మద్దతు ధరపై ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషిచేసి ఆచరణలో చూపిస్తున్న వ్యవసాయ శాఖమాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కు రైతులందరి తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పొట్టు తీసిన రాగులు క్వింటాల్ ఒక్కింటికి ?4290/-చొప్పున కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసిన 2రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి పిఏసిఎస్‌సిఈ ఓ మాధురి, వ్యవసాయ సహాయకుడు వాడాడ బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పుక్కళ్ళ శ్రీనివాసరావు, కూచిట్టి కాంతారావు, దూపాన వెంకటరమణారెడ్డి, సూరాడ ధనరాజు, శవ్వాన ప్రసాదరావు, మెండ త్రినాధరావు, అట్టాడ తిరుపతిరావు, పల్లి జోగారావు, పప్పుకృష్ణారావు మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర-హిరమండలం: భగభగ మండే ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు హిరమండలం నకు చెందిన కామాక్షి స్వర్ణకార సేవా సంఘం నడుం బిగించింది. మంగళవారం హిర మండలం మేజర్ పంచాయతీ లోని హరి బంగారం షాప్ ఎదురు గా ఓ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. మండే ఎండల్లో తమకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్న స్వర్ణ కారుల సంఘం దాతృత్వంపై వారంతా హర్షం వ్యక్తం చేసారు. ముఖ్యంగా పాదాచారులు, వృద్ధులు, మహి ళలు, వాహన దారులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణ కారుల సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో ముందుంటామని ఇందులో

భాగంగానే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి ముగిసే వరకు ప్రతీ రోజు చల్లని నీరు అందిస్తామని, ప్రజలు చలి వేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారంతా కోరారు.

ఉత్తరాంధ్ర సాగునీటి కల సాకారం దిశగా ప్రభుత్వం అడుగులు

- చివరి ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర జిల్లాల సాగునీటి భవితవ్యాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పాత, కొత్త ప్రాజెక్టులన్నింటినీ సమాన ప్రాధాన్యతతో పూర్తి చేసి, ప్రతి చివరి భూమికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. మంగళవారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. బి.ఆర్.ఆర్. వంశధార ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నేరడి సైడ్ వియర్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను వెంటనే తొలగించి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హీరమండలం రిజర్వాయర్‌కు నిరంతరాయంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 88వ ప్యాకేజీలో 90 శాతం పనులు పూర్తయినా భూసేకరణలో జాప్యం, పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడంపై మంత్రి రామానాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం చేస్తున్న ఏజెన్సీలకు తక్షణమే నోటీసులు జారీ చేసి, టెండర్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులకు నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ, పనులు నెమ్మదిగా సాగుతుండటంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్ట ఎత్తిపోతల పథకం పూర్తయితే 12 టీఎంసీల నీరు హీరమండలం రిజర్వాయర్‌కు తరలించవచ్చని, ఇది కీలకమైన ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. రూ.145 కోట్ల విలువైన పనుల్లో రూ.22 కోట్ల పనులు పూర్తయ్యాయని, బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గొట్ట బ్యారేజ్ ఆప్రాన్ పనుల కోసం రూ.12.81 కోట్ల టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు.

వంశధార ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యం 2480 క్యూసెక్కులు అయినప్పటికీ, ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోందని అధికారులు వివరించారు. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. షట్టర్ల కుంభకోణంపై చర్చ సందర్భంగా, కోర్టు అనుమతి పొంది వెంటనే షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రేగులపాడు ఆఫ్షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల్లోని 108 గ్రామాలకు సాగునీరు అందుతుందని, ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి స్థానికులతో చర్చలు జరుగుతున్నాయని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు వివరించారు. నాగావళి-వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని శాసనసభ్యులు కూన రవికుమార్ కోరారు. నారాయణపురం ఆయకట్టు కింద 33 కిలోమీటర్ల హై లెవెల్ కెనాల్ నిర్మించి 5000 ఎకరాలకు కొత్తగా నీరు అందించనున్నట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు తమ కలల ప్రాజెక్టుగా అభివర్ణించారు. సమావేశంలో భాగంగా తమ్మినేని పాపారావు నారాయణపురం ఆనకట్ట పై కూడా సుదీర్ఘంగా సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. రణస్థలం పైడి భీమవరం పారిశ్రామిక వాడకు సాగునీటి ప్రాజెక్టుల నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా ఉండేలా చొరవ చూపాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వర రావు కోరారు. కళింగపట్నం, అంబల్ల వలస ఎత్తిపోతల పథకాల పనులు పూర్తి చేయాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మంత్రిని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి, శాసనసభ్యులు గొండు శంకర్, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ రామ్ గోపాల్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఈఈ పొన్నాడ సుధాకర రావు, వంశధార ఎస్ఈ తిరుపతి రావు, జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు సమీక్షకు హాజరయ్యారు.

కేడ్సిస్‌కు ఐతమ్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యా సంవత్సరంలో బిటెక్ కోర్సులు పూర్తిచేసిన 34 మంది విద్యార్థులు హైదరాబాదు కేంద్రంగా ఉన్న కేడ్సిస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక వేతనంగా ఒక్కొక్కరికి రూ.3.3 లక్షల మేర కేడ్సిస్ చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్.శ్రీనివాసరావు, హెచ్‌డిలు, టిపిఒ డాక్టర్ ఎంవివిఎస్కుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

పంచాయతీ ఈవోని కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి: మేజర్ పంచాయతీ ఈవోగా జి.వెంకటరావు ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువాతో సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని, దేశాన్ని స్వచ్ఛంగా, శుభ్రతగా ఉండాలని ఉద్దేశ్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రవేశపెట్టారని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ అన్నారు. అందులో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, కాలువల శుభ్రం, పొడి చెత్త తడి చెత్త వేరు వేరు చేసి డంప్ యాడికి తరలింపు ఇలా మరికొన్ని విషయాలపై ఈవోతో బిజెపి నాయకులు చర్చించుకున్నారు. మేజర్ పంచాయతీని పరిశుభ్రంగా మార్చి అందంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శశిధర్, మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, నియోజకవర్గం కోటి కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నేతింటి రాజారావు, శాసనపురి శ్రీను, ఉపాధ్యక్షులు నాగేంద్ర, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పునరుత్పాదక వనరులతో భూమికి పునర్జీవనం

విశాలాంధ్ర-పలాస: పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంతోనే కర్బన ఉద్గరాలు, భూతాపం తగ్గించడం ద్వారా భూమికి పునర్జీవనమని ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణరావు అన్నారు. మంగళవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఎర్త్ డే అంశం 'మన ఇంధనం-మన భూగోళం' గుర్తుగా విద్యార్థులు గ్లోబు ఆకారంలో మానవ హారంగా, పునరుత్పాదక ఇంధనాలు అయిన సౌర, పవన, జీవ ఇందనాలుగా ఏర్పడి, సేవ్ ఎర్త్ నినాదంతో భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. రమణ రావు, నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, మధుబాబు, రమేష్, సుధాకుమారి, జనార్ధన రావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని, కిషోర్, మెహర్ సుధ, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్ రవితేజ, కోటేశ్వరరావు, తులసిరాణి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: చిన్నారులకు, గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు ధనలక్ష్మి, లత, జయ అన్నారు.మంగళవారం కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం మండల కేంద్రం మహిళా సమాఖ్య భవన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చి లబ్ధిదారులు పోషకాహారం తీసుకెళ్లే విధంగా అవగాహన కలిగించాలి అన్నారు. అంగన్ వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారుల ఎదుగుదల ను అంచనా వేయాలని కోరారు. ఆకలి నిర్ధారణ, ఆరోగ్య పరీక్షలు చేయించాలి అన్నారు. అంగన్ వాడీ కార్యకర్తలు గృహ సందర్శనలు ద్వారా బిడ్డల ఆరోగ్యం వాకబు చేస్తూ ఉండాలని సూచించారు. మొదటి 1000 రోజుల సంరక్షణ పై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లలు ఊబకాయం లేకుండా సమతుల ఆహారపు అలవాట్లను అమలు చేసేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

బోరుభద్ర ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత పట్ల అవగాహన కల్పిస్తూ మనం నివసిస్తున్న భూగోళంను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. మన ఉత్పాదక శక్తి -మన భూమి" అను అంశంపై చిత్ర లేఖన పోటీలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్ తాడేల లోకేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ప్రతి చెట్టుకి వినూత్నంగా క్యూఆర్ కోడ్ కేటాయించి, ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ చెట్టు యొక్క పూర్తి సమాచారం తెలుసుకునే ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు. ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాధ రావు, బాడాన రాజు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి, పాల్గొన్నారు.

విశాఖ విమానాశ్రయం సలహా కమిటీ సభ్యునిగా శివప్రసాద్

విశాలాంధ్ర-పొందూరు: విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం సలహా కమిటీ సభ్యునిగా మండలం కింతలి గ్రామానికి చెందిన దుంపల శివప్రసాదు కేంద్రప్రభుత్వం నియమించింది. ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేసారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన ఈ సలహాకమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీలో శివప్రసాద్తో కలిసి ఏడుగురు సభ్యులు ఉంటారు. పియూసీ చైర్మన్ కూన రవికుమార్ ప్రోత్సాహంతో విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్రప్రభుత్వానికి చేసిన సిఫారసుతో సలహా కమిటీలో శివప్రసాద్‌కు ప్రతిష్టాత్మకమైన సలహకమిటీలో చోటు కల్పించారు. ప్రస్తుతం శివప్రసాద్ సీబ్రీజ్ రిసార్ట్స్ ఎపెక్స్ ఇన్ఫ్రా ఎండీగా ఉన్నారు. శివ ప్రసాద్ తండ్రి దుంపల సన్యాసిరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. తనను ఈ ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపిక చేయడం పట్ల ఎంఎల్ఏ కూన రవికుమార్, ఎంపీ కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడుకు శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. సలహా కమిటీ సభ్యునిగా శివప్రసాద ఎంపికపట్ల తాడివలస సర్పంచ్ తమ్మినేని మనెమ్మ, కింతలి సర్పం చ్ పైడి రామప్రసాద్, ఎంపీటీసీ కె. హనుమంతురావు, కింతలి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

దేశ మొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే: డీఈఓ

విశాలాంధ్ర - మందస: భారత దేశపు మొదటి ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని జిల్లా విద్యాశాఖ అధికారి సదాశివుని తిరుమల చైతన్య అన్నారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పూలే విగ్రహాన్ని మండల అభివృద్ధి అధికారి నడిమింటి రమేష్ నాయుడుతో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తిరుమల చైతన్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో అప్పటి బడుగు బలహీన వర్గాల మరియు దళిత ప్రజల పిల్లలకు పాఠశాలను స్థాపించి విద్యా బోధన చేపట్టడం, స్త్రీలు పురుషులలో ఉండే నిరక్షరాస్యత రూపుమాపుటకు కృషి చేశారన్నారు. సమాజంలో ఉండే దురాచారాలను రూపుమాపుటకు విద్య ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మందస మండలం విద్యాశాఖ కార్యాలయం ముందు భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు విగ్రహం మండలంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు అంకితం చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎం. లక్ష్మణరావు ఉపాధ్యాయులు సహాయ సహకారాలు తీసుకుని విగ్రహ ప్రతిష్ట చేయించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ విగ్రహం ఏర్పాటుకు దాతలు లోహరిబంధ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యవ్వారి అరుణశ్రీ, ఎల్ ఎఫ్ ఎల్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గేదెల మోహిని, తెలుగు ఉపాధ్యాయుడు, పిడి మందస ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గున్న గంగాధర్ రావు, కొత్తూరు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకేశ్వర రావు. అంబుగాం ఎంపీపీ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కాసం శ్రీనివాసరావు, హరిపురం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ బత్తుల విజయ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశామని విద్యాశాఖ అధికారి ఎం లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యాయ జేపీసీ మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ ఎం సి మరియు ఉపాధ్యాయులు ఎం ఈ ఓ 2 ఎం భాస్కర్ రావు మరియు ఎర్రం నాయుడు సిఆర్ఎంటిలు ఐ ఈ డి బృందం ఎం ఆర్ సి బృందం మరియు స్థానిక పాఠశాల ఎంపీపీ ఎస్ బిసి ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'లోడగల'కు చెక్ పెట్టేందుకు వ్యూహమా..!

పలాస టిడిపిలో ఆధిపత్య రాజకీయాలా...?

విశాలాంధ్ర - పలాస: పలాస అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రమైన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీలో విచిత్రకరమైన, అధిపత్య రాజకీయాలు నడుస్తున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి . ఒక పక్క రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఆస్తుల సెటిల్మెంట్ దందాలు, మరో పక్క రాజకీయ ఎత్తుగడలు సాగుతున్నాయన్న గుసగుసలు ఉన్నాయి . ప్రభుత్వ ప్రైవేటు భూ కబ్జాలు దందాలు సాగుతూ రాజకీయాల చుట్టూ తిరుగుతున్నాయి. ఇటువంటి వ్యవహారాలు గత వైసిపి పాలనలో సాగిందన్న ప్రచారం కూటమి పార్టీల శ్రేణులు గత ప్రభుత్వ పాలనలో చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనపై అటువంటి ప్రచారం ఇప్పుడు వైసీపీ చేస్తూ దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ రాజకీయ వ్యవహారం ప్రస్తుత టిడిపికి చుట్టుముడుతోంది. జనసేన పార్టీ నాయకులు కూడా టిడిపి భూ దందా తప్పిదాలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తుండడం విశేషం. మరో పక్క అధికార టిడిపిలో కూడా రసవత్తరమైన రాజకీయాలు నడుస్తున్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశిస్తున్న 1983 టిడిపి ఆవిర్భావం నుంచి కార్యకర్తగా పనిచేస్తున్న సీనియర్ నాయకుడు యాదవ కులానికి చెందిన లోడగల కామేశ్వరరావు యాదవ్ ను పార్టీలో చెక్ పెట్టి అణచివేయాలన్న ఆలోచనలతో టిడిపిలో ఆయన వ్యతిరేక వర్గీయులు వ్యూహం రచిస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిలో భాగంగా ఆయనను వ్యతిరేకిస్తున్న టిడిపిలోని కొంత మంది వైసీపీతో చేతులు కలిపి లోపాయికారి ఒప్పందం జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే లోడగల కామేశ్వరరావు యాదవ్ సూది కొండ ప్రాంతంలో భూ కబ్జాలు చేసి స్థలాల అమ్ముకున్నట్లు వైసిపి ఆరోపిస్తోంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లోడగల కౌన్సిలర్ గా గెలిచినా చైర్మన్ పదవి దక్కకుండా చేయడానికి ఇటువంటి ప్రచారానికి ఆయన వ్యతిరేకులు పూనుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లోడగల టిడిపి పార్టీ ప్రారంభం నుండి ఇప్పటి వరకు కొనసాగుతూ కరుడుగట్టిన కార్యకర్తగా చలామణి అవుతున్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన లోడగల టిడిపి ప్రతిపక్షంగా ఉన్న సమయంలో చాలా మంది పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న ఈయన మాత్రం అధిష్టానం అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయే సమయంలో టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాశీబుగ్గ ఎన్టీఆర్ విగ్రహం వద్ద సమైక్యాంధ్ర కోసం 72 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు టిడిపి కార్యకర్తలతో చేపట్టిన చరిత్ర లోడగలకు వుంది. బంక,బాల్చి చేతపట్టి పార్టీ ప్రచారాలు చేసి ఇటు సీనియర్ మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీకి, అటు దివంగత నేత ఎర్రంనాయుడుకు, ప్రస్తుత రాష్ట్ర మంత్రి అచ్చేన్నాయుడుకు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రీతిపాత్రుడయ్యారు. టిడిపి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది లోడగల మాత్రమే అంటే అతిశయోక్తి కాదు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవికి లోడగల పోటీపడి నిధులు కొరత ఏర్పడడంతో వెనుకంజ వేశారు. లేకుంటే 2019 వరకు ఆయనే మున్సిపల్ చైర్మన్ గా వ్యవహరించే సువర్ణ అవకాశాన్ని వదులుకున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం మూడు విడతలుగా ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ ల పదవి ఏదో ఒకటి వస్తుందని ఆశించిన లోడగలకు నిరాశ మిగిలిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. మరో ఏడాదిలో మున్సిపల్ ఎన్నికలు రానున్న దృష్ట్యా ఈసారి చైర్మన్ పదవిని లోడగలకు కట్టబెట్టేందుకు మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో కామేశ్వరరావు యాదవ్ కు చైర్మన్ పదవి దక్కకుండా టిడిపిలోనే కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగానే రైతుల భూములను మధ్యవర్తిగా ఉంటూ అమ్మకాలు చేయించి దశాబ్దాలు గడుస్తున్న ప్రస్తుతం తెరపైకి లోడగల కబ్జాదారుడుగా ముద్ర వేసి వస్తున్న ఆరోపణలు చైర్మన్ పదవికి చెక్ పెట్టేందుకేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి టిడిపి అధిష్టానం వర్గం లొడగల విషయంలో ఏ విధంగా ఆలోచిస్తుందో వేచి చూద్దాం..!

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి



విశాలాంధ్ర - సంతబొమ్మాళి /కోటబొమ్మాళి: విద్యతో పాటు, క్రీడలు, సహ పాఠ్యాంశాలలోనూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రజలను టెక్కలి ఉప విద్యాశాఖ అధికారి జె.విలియమ్స్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. గోవిందరావు ఆధ్వర్యంలో ఎం.ఇ.ఓ. సీ.హెచ్. గోవింద్, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ బి. వెంకటరమణ, విద్యార్థులు మంగళవారం వినూత్నంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆటపాటలతో తమ పాఠశాల ప్రత్యేకతలు, విద్యార్థులు సాధించిన పగ్రతి, పాఠశాలలోని సౌకర్యాలు వివరిస్తూ భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విలియమ్స్ స్థానిక మెయిన్ రోడ్ లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, తగినన్ని తరగతి గదులు, క్రీడల మైదానం సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం సైతం పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, మధ్యాహ్న భోజనం తోపాటు తల్లికి వందనం పేరుతో ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గడచిన ఏడాది శతశాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం, అలాగే క్రీడల్లో జాతీయస్థాయిలో విద్యార్థులు గుర్తింపు పొందారని హెచ్.ఎం. గోవిందరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి వైశ్యుల వీధి, 1,2,3 వార్డులు, రెడ్డిక వీధి, కరణాల వీధి, నాయి బ్రాహ్మణ వీధి, మెయిన్ రోడ్డు మీదుగా మండల విద్యాశాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

భాగవానుదాసుపేట పాఠశాలను ఎత్తివేయడం తగదు

విశాలాంధ్ర - పొందూరు: మండలం భగవానుదాసుపేట గ్రామం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం మండల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానంలో భాగంగా భాగవానుదాసుపేట పాఠశాలను ఎత్తివేసి నరసాపురం మోడల్ ప్రాథమిక పాఠశాలలో

కలిపారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఎంఈఓ కు వినతిపత్రం అందించారు. నరసాపురం పాఠశాలకు తమ పిల్లలు వెళ్లా లంటే నిత్యం భారీ వాహనాలు తిరిగే రాష్ట్ర రహదారిపై వెళ్లాల్సి ఉంటుందని ఇది చాలా ప్రమాద మని వారు ఆవేదన వ్యక్తం చేసా రు. ఇప్పటికైనా అధికారులు పాఠశాల తొలగింపు పై పునరా లోచన చేయాలని డిమాండ్ చేసారు. లైదాం ఎంపీయూపీ పాఠాశాల ను మోడల్ ప్రైమరీ పాఠశాల గా స్థాయి తగ్గించడం పైనా లైదాం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన తెలిపారు.

నెట్‌బాల్ పోటీలకు దివ్య ఎంపిక

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.దివ్య జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ ప్రశాంతి మంగళవారం తెలిపారు. ఈ నెల 26 నుంచి 28 వరకు జార్ఖండ్‌లో జరిగే పోటీలలో దివ్య పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు.

భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ

విశాలాంధ్ర - రణస్థలం: మండలం, సంచాం రైతు సేవా కేంద్రంలో రణస్థలం మండలం ఉన్న గ్రామీణ వ్యవసాయ సహాయకులకు మట్టి నమూనా సేకరణ పై మంగళవారం మండల వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి, రైతు పొలంలో మట్టి సేకరణ విధానంను క్షేత్ర స్థాయిలో రైతు సమక్షంలో ఆన్‌లైన్ చేసి చూపించారు. మండలంలో మొత్తం అన్నీ ఆర్ఎస్‌కె పరిధిలో 1464 మట్టి నమూనాలని సేకరించాలని టార్గెట్స్ ఇచ్చారు. పండ్ల తోటలు, వ్యవసాయ భూములు ఉన్న రైతులు అందరు మట్టి నమూనా తీయించుకొని, పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి రైతులకి సూచించారు. ఈ మట్టి నమూనా సేకరణపై గ్రామంలో రైతులకి అవగాహన కల్పించి నిర్దీత సమయంలో టార్గెట్స్‌ని పూర్తి చేయాలని వీఏఏలకు సూచించారు.



సివిల్స్ విజేతకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందన

విశాలాంధ్ర-టెక్కలి: యూపీఎస్సీ ఫలితాల్లో 15వ ర్యాంకు సాధించి శ్రీకాకుళం జిల్లాకే వన్నె తెచ్చి విజేతగా నిలిచిన బాన్న వెంకటేశ్ ను వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫోన్ ద్వారా అభినందించారు. మారుమూల ప్రాంతం నుంచి ఇంత మంచి విజయానికి కారణం అయిన ఆయనకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెబుతున్నానని, కృషి పట్టుదలతో ఈ దేశ యువకులు గొప్ప సంకల్పంతో రాణించగలరు అనేందుకు వెంకటేశ్ తాజాగా సాధించిన అనూహ్య విజయమే తార్కాణం అని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ కుటుంబ సభ్యుల ను కూడా మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో దేశ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ, జిల్లాకి గర్వకారణంగా, యువతకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాంక్షించారు.

జల వనరుల శాఖ మంత్రిని కలిసిన నీటి సంఘం అధ్యక్షుడు

విశాలాంధ్ర సంతబొమ్మాళి: రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో సంతబొమ్మాళి మండలం మర్రిపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడు అట్టాడ జగన్నాథం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టెక్కలి మదన గోపాల సాగరం పరిశీల పరిశీలనకు వచ్చిన మంత్రికి మర్రిపాడు సాగునీటి సంఘం పరిధిలో గల సమస్యలను వివరించారు. ఆయనతోపాటు జిల్లా సాగునీటి సంఘం అధ్యక్షుడు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు జి నిరంజన్, కూటమి నాయకులు ఉన్నారు.

నవోదయ విద్యార్థికి సత్కారం

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి మండలం కంచిలి ప్రాథమిక పాఠశాల విద్యార్థి బంగారు కోటేశ్వరరావు కు ఘనంగా సత్కరించారు ఇటీవల కాలం లో విడుదలైన నవోదయ 2025 ఫలితాల్లో సత్తా చాటిన 5 వ తరగతి చదువుతున్న బంగారు కోటేశ్వరరావు కు ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రెల్ల కామరాజు మాస్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కోటేశ్వరరావు కి కోచింగ్ ఇచ్చిన నల్లన రవి గ్రామస్తులు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు చెప్పారు. అలానే విద్యార్థి కి సాహుకరి సోమేశ్వర రావు 5000 రూపాయిలు విద్యార్థికి ప్రైజ్ మనీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జిల్లాను ప్రగతి పదంలో నడిపించాలి : జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్లాలని, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించేలా సమష్టి కృషి చేసి భాద్యతతో పనిచేయాలని, త్రాగునీటి సమస్యలేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళంకు సంబంధించి 2,4,1 %ఁ%, 7వ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ నిర్వహించిన 2,4,1,7వ స్థాయి సంఘ సమావేశాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధి జిల్లాలో చేపడుతున్న శ్రీనిధి, బ్యాంకు లింకేజీ,వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ వివరించగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ చాలా పింఛన్ల నిలుపుదల చేశారని నిలుపుదల చేసేందుకు తగిన కారణాలు సంబంధిత పింఛన్ దారునికి తెలియజేయాలన్నారు.

- పారిశుధ్యం, త్రాగునీటి సమస్యపై దృష్టి సారించాలి... కూన రవికుమార్

ఆమదాలవలస శాసన సభ్యుల కూన రవికుమార్ జిల్లాలో చేపడుతున్న రోడ్ల పనులపై వివరణ కోరారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ చెరువు గట్టు పై నుండి రోడ్లు వేయాలని, చెరువు ఘర్భాల నుండి వేయవద్దన్నారు. పశువులకు మంచినీటి తొట్టెలు ఏర్పాటుపై ఆరా తీశారు. గతంలో కట్టిన మంచినీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారిని జిల్లాలో చేపడుతున్న పనులపై ఆరాతీసి కూటమి ప్రభుత్వం పారిశుద్యంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుందన్నారు. పంచాయతీ నిధులు రోడ్డు నిర్మాణాలకి ఖర్చు చేయకుండా, త్రాగు నీరు, పారిశుధ్యానికి ఖర్చు చేయాలన్నారు. చెత్త, దోమలతో గ్రామాలు నిండిపోయాయని, కాలువల నిర్వహణపై శ్రద్ధ చూపాలని కూన రవి అన్నారు. వంశధార, బహుద నదుల అనుసంధానంపై గత తెలుగుదేశం పాలనలో అనుమతులు పొందడం జరిగిందన్నారు. దానిని గత ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మళ్లీ ప్రతిపాదనలు పంపించవలసినదిగా సూచించిందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్స్ అధికారులతో సమీక్షించి ఆరాతీశారు. శాసన సభ్యులు కూన రవి కుమార్ మాట్లాడుతూ విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండకపోవడం వలనే విద్యుత్ పూర్తి స్థాయిలో అందుబాటులో లేదని, విద్యుత్ అందుబాటులో లేకపోవడం వల్ల జిల్లాకు పరిశ్రమలు రావడం లేదని పేర్కొన్నారు. పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ స్థాయి సంఘ సమావేశాలకు శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, ఎం.ఎల్.సి. పాలవలస విక్రాంత్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ సిరిపురం జగన్మోహన్ రావు, పలువురు జడ్పీటీసీ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఘనంగా ధరిత్రీ దినోత్సవం

విశాలాంధ్ర - రణస్థలం : కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో మంగళవారం ధరిత్రీ దినోత్సవం ఘనంగా జరుగపుకున్నారు. మండల ఎం.ఇ.ఓ త్రినాధ రావు అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం లో భాగంగా కేంపస్ లో చందనం, కొబ్బరి, నేరేడు, మామిడి చెట్లకు విద్యార్థులు కోడ్ జనరేట్ చేసిరి. ఎం.ఈ.ఓ త్రినాధరావు, ప్రిన్సిపాల్ పి. శ్రీధర్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది పి. కృష్ణ, టీ. ప్రసాదరావు, పి. సమతా, రజని లతోపాటు ఈవేమన విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చింతామణి అమ్మవారి సంబరం

విశాలాంధ్ర - కవిటీ : ఉద్దానం ఇలవేల్పు కవిటిలో వెలసిన శ్రీ చింతామణి అమ్మవారి సంబరంను మంగళవారం జగతి గ్రామానికి చెందిన పిరియా వెంకటరావు, ఉషారాణి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దలను మేళతాళాలు, కాళీకా నృత్యాలతో గ్రామంలో ఊరేగించి అనంతరం గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పీఎం ఉషాపై సమీక్ష

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రధాన మంత్రి ఉచ్ఛాతర్ శిక్షా అభియాన్ (పీఎం ఉషా) వర్సిటీకి మంజూరైన నిధుల వినియోగంపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో మంగళవారం సమీక్షించారు. ఈ నిధుల వినియోగానికి సంబంధించి ఈ నెల 28వ తేదీలోగా నివేదికలు అందజేయాలని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని సూచించారు. ఈ పథకం కింద వర్సిటీకి రూ.20 కోట్లు వచ్చే అవకాశం ఉందని, భవనాలు, పునరుద్ధరణ, పరికరాల కొనుగోలు, వర్క్షాపులు, సదస్సులు, శిక్షణలు తదితర వాటిని చేపట్టవచ్చన్నారు. తొలి విడతలో విభాగాల వారీగా విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపయోగపడేలా సర్టిఫికేటు కోర్సులు, శిక్షణకు సంబంధించిన నివేదికలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్స్ ఎస్.ఉదయభాస్కర్, ఎం. అనూరాధ, సీహెచ్. రాజశేఖరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ టి.సంతోషపావని పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో స్వర్ణ పతకాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ముద్దాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 12వ ఆల్ ఇండియా బాలల చిత్రలేఖనం పోటీలు, ప్రదర్శనల్లో పాల్గొని స్వర్ణ, రజత పతకాలు సాధించారు. ఈ పోటీలు ఇటీవల విజయ వాడలో నిర్వహించారు. కందుల తరుణ్, నూలు చైతన్య, తామాడ నవీన్, అంబటి సాయి తేజస్వి, వడగ పునీత్, గొర్రెల పవన్లకు ఈ పథకాలు లభించాయి. అలాగే 30 మంది విద్యార్థులకు ధృవపత్రాలు అందుకున్నారు. ఈ విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ దున్న రామ్మోహనరావు, హెచ్ఎం మణిపాత్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, పద్మజ, అవ రావతి, గణపతిరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్షిప్ సర్టిఫికేట్లు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియెట్ సెకండియర్, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఇంటర్న్షిప్ ధృవపత్రాలను అందజేశారు. ఇంటర్న్షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు. 2023 నుంచి వృత్తివిద్యలో భాగంగా సోంపేట ఏపీ మోడల్ స్కూల్లో ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా అనేక మంది విద్యార్థులు బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్సులో ఇంటర్న్షిప్ పూర్తి చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.చిన్నాజీవర్మ ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ టీన ఈశ్వరరావు, గ్రామపంచాయతీ ఈఓ ఎం.శాంతకుమారి, బ్యూటీషియన్ జయలక్ష్మిల చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు.

సవరమాలువ మామిడికాయ సంబరాల్లో పాల్గొన్న యువనేత చిన్నాల

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం సవరమాలువ గ్రామం లో మంగళవారం జరిగిన మామిడికాయ సంబరాల్లో సారవకోట మండల యువనేత చెన్నాల వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన మాజీ పిఏ సిఎస్ అధ్యక్షులు నక్కరాజు ఆహ్వానం మేరకు ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకట సత్యనారాయణ తో పాటు ఎంపీటీసీ సోబలాపురం మురళీధర్ చింత లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని మొక్క ప్రగతికి మెట్టు కావాలి

విశాలాంధ్ర - పొందూరు : మానవజాతి మనుగడ కోసం పచ్చని మొక్కలు ప్రగతికి మెట్లు కావాలని అందుకు మానవజాతి మనుకుడ కోసం ప్రతి ఒక్కరు పచ్చదనాన్ని ప్రోత్సహించినప్పుడే ప్రగతికి సాధ్యమని తాడివలస ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా తాడివలస ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పై విధంగా మాట్లాడుతూ మనం నాటే మొక్కలు భూమాతకు ఊపిరి తిత్తులుగా పనిచేస్తాయని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. ఎన్జీసీ క్లస్టర్ సమన్వయ కర్త పూజారి హరిప్రసన్న మాట్లాడుతూ మొక్కలకు క్యూఆర్ కోడ్లు ఇవ్వడం ద్వారా మొక్క యొక్క జీవిత చరిత్రను తెలుసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థు లందరూ తమ పుట్టిన రోజున నాడు మొక్కలు నాటడం అలవాటుగా మార్చు కోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రావాడ పాపారావు, సాయి కుమార్ పాల్గొన్నారు.

తిలారు ఆర్ఎస్‌లో ఆగని రైల్వే ఆక్రమణలు... పట్టించుకోని ఆ శాఖ అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం తిలారు రైల్వేస్టేషన్లో రోజురోజుకు అక్రమ ఆక్రమణలు జోరుగా జరుగుతుంది. రైల్వే ఆస్తులపై గాని స్థలాలపై కన్నెత్తి చూడని ప్రజలు ఈరోజు అధికారులు నిర్లక్ష్యం వలన రైల్వే స్టేషన్ రక్షణ గోడను నేలమట్టం చేసి ఆ ప్రాంతంలో అక్కడ ఉన్న ప్రజలు దర్జాగా వినియోగిస్తున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలోనే ఇటువంటి ఆక్రమణలు జరుగుతుంటే అధికారులు చర్యలు చేపట్టకపోవడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాగే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తే మరి కొద్ది రోజులకి ఈ ఆక్రమణలను ఆపే వారే ఉండాలని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రైల్వే శాఖ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వేసవిలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - జలుమూరు : వేసవిలో వచ్చే వ్యాధులపై ప్రజల్ని అప్రమత్తం చేయాలని మలేరియా సభ్యులను ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. జలుమూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పంచాయతీ కార్యదర్శి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు వినియోగిస్తూ నీరు పై అవగాహన కల్పించాలని సూచించారు. మలేరియా డెంగు మొదలగు వ్యాధికి వచ్చే అవకాశం ఉంటుందని ఆ విషయాన్ని కార్యదర్శులు ఈనెల 24న గ్రామస్థాయిలో జరిగే పంచాయతీ గ్రామసభల్లో తెలియజేయాలని సూచించారు. ఆయనతోపాటు ఎంపీడీవో అప్పలనాయుడు, పంచాయతీ విస్తరణ అధికారి పి ఉమామహేశ్వరరావు, వైద్య పర్యవేక్షకులు చిన్న రాజులు, పలువురు కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహ ధ్వంసం ఉపేక్షించరాని నేరం

వైసీపీ జిల్లా జనరల్ సెక్రటరీ అందవరం వెంకట్ సురేష్

విశాలాంధ్ర - హిరమండలం : మాజీ ముఖ్యమంత్రి మహా నేత డా. వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహం ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం ఉపేక్షించరాని నేరమని శ్రీకాకుళం జిల్లా వైసీపీ జనరల్ సెక్రటరీ అందవరం వెంకట్ సురేష్ అన్నారు. ఈ మేరకు ఏవి సురేష్ మంగళవారం హిరమండలం లోని అయన నివాసం వద్ద పత్రికా ప్రకటన విడుదల చేశారు, శ్రీకాకుళం రూరల్ మండలం లోని బైరి లో డా. వై ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి విగ్రహం ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం ఉపేక్షించనేరమని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోను అగ్రగామిగా నిలిపిన ఘనత వై ఎస్ కు దక్కుతుందని సంక్షేమ పథకాలు కు ఆయన కొత్త నిర్వచనం ఇచ్చారని వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్న రోజుల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేసారని అటువంటి మహనీయుని విగ్రహం ధ్వంసం చేయడం సరి కాదని దీనిపై పోలీసులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ఎ వి సురేష్ కోరారు. ఘటన కు బాద్యులు అయిన వారి మీద చర్యలు తీసుకోవాలని రాజ కీయాల్లో గెలుపోటములు సర్వ సాధారణ మని అయితే ఇటువంటి చర్యలు కు పాల్పడడం ప్రజాస్వామ్యం నకు పూర్తి విరుద్ధమని వైసీపీ హయాంలో ఎ విగ్రహం నకు ఏ హాని చేయని ఘటన లు జిల్లా లో ఎక్కడా జరుగలేదని ఈ సందర్భంగా ఏవి సురేష్ గుర్తు చేశారు. కొత్త సంస్కృతి ని తీసుకు రావద్ద ని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : సమాజంలో తనవంతు పాత్ర నిర్వహించే క్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యులయ్యేలా అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖధికారులు ఎస్. దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మ నాభంలన్నారు. భవిత కేంద్రం నందు గతంలో నిర్వహించిన వైద్య నిర్ధారణ శిబిరంలో అర్హులైనటువంటి 13 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆల్మికో సంస్థ వారు ఏడిఐపి పథకంలో భాగంగా సామాజిక న్యాయం, సాధికారత సాధించే క్రమంలో భాగంగా రోలేటర్స్ 3, బిటిఈ 4, కమోడేటు చైర్స్ 2, సిపి వీల్ చైర్ 1, ట్రై సైకిల్ 1, ఎల్బో స్టిక్స్ 2 ఉపకరణాలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లతోపాటు స్థానిక ప్రధానోపాధ్యాయులు తదితరులు ఈ విషయమై అనేక అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖధికారులు దేవేంద్రరావు, పద్మనాభంలో పాటు స్థానిక ప్రధానోపాధ్యాయులు యు. గణపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ బూరగాన చిన్నబాబు, ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, శివప్రసాద్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులున్నారు.

సీఎం సభకు సన్నాహాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఈ నెల 26వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుడగట్లపాలెం గ్రామానికి మత్స్యకార భరోసా పథకాన్ని స్వయంగా అందజేసేందుకు విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్లు మంగళవారం బుడగట్లపాలెం లోని సముద్రతీరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో నిర్వహించే సమావేశానికి గ్రామానికి చివర్లో తీరానికి 300 మీటర్ల దూరంలో స్థలాన్ని ఎంపికచేశారు. అలాగే సీఎం చంద్రబాబు మూడు మత్స్యకారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులు, జీవన విధానం, సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. దీనికి సంబంధించి రూట్ మ్యాప్ సైతం సిద్ధంచేశారు. హెలీపాడ్, ఫిషింగ్ లాండింగ్ సెంటర్, సభా వేదిక, పార్టీ శ్రేణులతో సమావేశం తదితర వాటికి ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజుల నుంచి అధికారులు ఈ గ్రామాన్ని సందర్శిస్తూ.. సీఎం సభను విజయవంతంచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2 వేల మంది మత్స్యకారులతో, అలాగే 500 మంది పార్టీ శ్రేణులతో వేర్వేరుగా సమావేశం నిర్వహణకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.సాయిప్రత్యూష, తహసీల్దార్ బి.గోపాల్, సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు, కూటమి నేతలు పాల్గొన్నారు.

మాతృమూర్తి సంఘం వితరణ

విశాలాంధ్ర - కవిటీ : కవిటి మండలం కుసుంపురం పంచాయతీ గుసిరిపుట్టుగ గ్రామానికి చెందిన గుసిరి శ్రీను ఇటీవల విదేశాలకు వెళ్ళి అక్కడ పని చేస్తుండగా హైబీపీ రావడంతో కోమాలోకి వెళ్లిపోయాడు. ఇటీవల గ్రామానికి వచ్చి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆ గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘం రూ.5 వేలు, గ్రామస్తులు రూ. 5 వేలు మొత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయంను మంగళవారం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో 15వ ర్యాంకు సాధించిన వెంకటేష్

విశాలాంధ్ర - జలుమూరు : నేడు విడుదలైన సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో జలుమూరు మండలం అల్లాడపేటకు చెందిన బొన్న వెంకటేష్ సివిల్స్ లో 15వ ర్యాంక్ ఐఏఎస్ సాధించడం తల్లిదండ్రులు రోహిణి, చంద్ర రాహుల్ ఎంతో ఆనంద వ్యక్తపరిచారు. వెంకటేష్ పట్టుదల కృషి ప్రధాన కారణమని అన్నారు. ఆయన విజయం సాధించడంపై స్థానిక సర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావు, మండలానికి చెందిన అభిమానులు అభినందించారు. ఇటువంటి మారుమూల గ్రామం నుండి ఐఏఎస్ కి ఎంపిక కావడం పలువురు అభినందించారు. అలాగే నేడు ఐఏఎస్ కాకుండా నాడు 2023-24లో ఐపీఎస్‌లో సివిల్స్ 467 ర్యాంకు సాధించిన ఘనత ఆయనదే, పట్టుదల కృషితో ఐఏఎస్‌కు వెళ్లాలనే తవనతో వెంకటేష్ ఐఏఎస్ సాధించాడు.